గోలకొండ పత్రిక

౧౦౨౫౧

ప్రతి సోమ, గురువారములందు వెలువడు ఆంధ్రవార జాతీయ పత్రిక

సంపుటము ౧౯ ● హైదరాబాదు దక్కను ● తారణ సం. ఆశ్వీజ శు ౧౫ [illegible] సోమవారము ● సంచిక ౪౧

గాంధీ జిన్నా సంప్రదింపులు విఫలమైనవి

లీగువారి పాకిస్థాన్ తీర్మానం దేశానికి అనర్థదాయకమైనది

— మహాత్ముడు

ఆగస్టు తీర్మానం దేశమంతటికీ నష్టదాయకమైనది

— జనాబ్ జిన్నా

గత బుధవారం సాయంత్రం ౬-౫ కి గాంధీ జిన్నాల ఉభయులు (పరస్పరదర్శనమై జిన్నా భవనం వెలుపలికి వచ్చినారు) వెలుపలికిరాగానే జిన్నా తన (వారు) తమ ప్రతినిధులను కలిసికొన్నాడు. ప్రతినిధులు "అంతిమమైన నిర్ణయమేమి?" అని ప్రశ్నించగా "ఇకనుండి మహాత్ముని సంబోధించుడి" అని జిన్నా జవాబుచెప్పినాడు. ఇంతలో మహాత్ముడు దండకు సిద్ధముకాగా జిన్నా మహాత్ముని పిలిచి కరస్పర్శ చేసి "పరస్పరం మాట్లాడుకొనుటకు తావులేదు" అన్నాడు. ప్రతినిధులు అవకాశమును గురించి మహాత్ముని వెంబడించిరి. ఒక ప్రతినిధి మళ్లీ జిన్నా చెప్పడు కలుసుకుంటారని ప్రశ్నించగా "ఇంతలో కలుసుకోము. తేల్చి యాచింపకుండా మానవమాత్రుం చాయిదాపడ్డది" అని సమాధానమిచ్చినారు.

ఢిల్లీ రాజాజీ సలహా

ఈ సంప్రదింపులు విఫలమైనవని గత బుధవారము జిన్నా ప్రకటించినాడు. గాంధీజిన్నాల మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరము ప్రకటనార్థమై పత్రికల ప్రతినిధులకొసగబడినవి. ఈ సంప్రదింపులు రాజాజీ ... ప్రారంభించబడినవని ... రాజాజీ తెలుపుచున్నారు. ... ఇద్దరిలో ... నాయకులమధ్య ఒక సమిష్టిభూమిక లేదని స్పష్టమగుచున్నది.

స్వాతంత్ర్యానికి పట్టినగతి

జిన్నా కోరికపై మహాత్ముడు రాజాజీ సూత్రాన్ని త్రోసివేసినాడు. పాకిస్థాన్ సూత్రం మహాత్ముని అంగీకారాన్ని పొందజాలేదు. మహాత్ముడు కొత్త సూత్రమొకటి సిద్ధపరచినాడు. కాని దాన్ని జిన్నా నిరాకరించినాడు. మహాత్ముని అభిప్రాయాలను క్లుప్తంగా చెప్పాలంటే!

౧ ఆగస్టు ౧౯౪౨ తీర్మానాన్ని అమలు జరుపుట.

౨ విదేశశక్తిని ప్రతిఘటించటానికి ఉమ్మడిగా ప్రయత్నించుట

౩ స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత వేరుపడుట అవసరమైతే సంయుక్త వ్యవహారాల అప్పగించుటకు రక్షణ మొదలైన వాటిని గూర్చి ఒకబడంబడిక చేసికొనుట

౪ జాతీయ తమ మతము ప్రమాణం కాదనుట

౫ మొత్తము హిందూదేశానికి నష్టకారకమైనట్టి పాకిస్థాన్ తీర్మానాన్ని ముస్లింలీగు అంగీకరించుటకై త్రోసివేయుట

ఇక జిన్నాగారి వాదాన్ని ఈ క్రిందివిధంగా క్రోడీకరించవచ్చును

౧ పాకిస్థాన్ తీర్మానాన్ని అనుసరించుట

౨ విదేశశక్తియొక్క ఛత్రఛాయక్రింద విభజింపబడుట

౩ రెండు రాష్ట్రాలు రాజ్యాధికారం పొందిన తర్వాత స్వతంత్ర రాష్ట్రాలుగా ఏర్పడిన తర్వాతనే పరిపాలనను సాగించుట ప్రతి రాష్ట్రంలోని అల్పసంఖ్యాకులు అక్కడి అధికసంఖ్యాకుల అనుచరులుగా నుండుట

౪ హిందూదేశములోని మహమ్మదీయులు ఒక ప్రత్యేక జాతివారని గుర్తింపబడుట

౫ మొత్తం హిందూదేశానికి అనర్థదాయకమని ౧౯౪౨ సంవత్సరపు ఆగస్టు తీర్మానాన్ని త్రోసివేయుట

జిన్నా మహాత్ముని మార్చలేక పోయినాడు

తనకు మహాత్మునికిమధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాన్ని విడుదలచేస్తూ ఇట్లు ప్రకటించినాడు

సంప్రదింపులు ప్రారంభించుటపూర్వమే తాను వ్యక్తిగతంగా సంప్రదిస్తున్నాననీ తానెవరి ప్రాతినిధ్యం వహించటం లేదనీ మహాత్ముడు స్పష్టపరచినాడు. అయినా వారి ... [illegible]

అట్టివాడీ లోకములో సంచరించి యుండ లేడు

జగద్విఖ్యాత శాస్త్రవేత్తయగు అల్బర్టు ఐన్‌స్టీన్ గారు గాంధీ గారిని గూర్చి యిట్లు అభిప్రాయమిచ్చినారు

మోహన్దాసు గాంధీ—అతడు తన జనులనాయకుడు ప్రపంచమందే యితర దేశశక్తి కూడా తనకి సాయపడినదికాదు. అతడు గొప్ప రాజకీయ వేత్త. అతని రాజకీయాలు మోసము కుట్ర, రహస్యము అనువాటిపై ఆధారపడలేదు. తన ప్రభావముపైననే ఆధారపడినవి. అతడు విజయవంతుడగు యోధుడు కాని అతడు పశుబలముపై ఆధారపడినవాడుకాడు. ప్రజ్ఞ వినయము కలవాడు పట్టుదల అచంచలముగా కలవాడు. తనవారి నుద్ధరించుటలో తనయావచ్ఛక్తిని వ్యయము చేసినాడు. యూరోపు పశుకృత్యాన్ని తనమానవత్వముతో ఎదిరించినవాడు. తరతరాల వరకును అట్టివాడుకానరాడు.

అట్టివాడు రూపముతోగోచరమగుచు భూమిపై సంచరించెనని సచో మనమే నమ్మజాల నట్టి యుత్తమోత్తముడు ఆ.గాంధి

దేశ భక్తులకు జైలే తగినది

ఇండియా ప్రభుత్వ కార్మిక శాఖామంత్రియగు డా॥ అం. బేడ్కర్ గారు కాకినాడయందు తూర్పు గోదావరి జిల్లా బోర్డు సమావేశమందు ... ఇచ్చిన మాటలను "క్విట్ ఇండియా" ... తీర్మానము సమర్థించినవారిని ... జైలులో వేయుట సమంజసము. ప్రభుత్వసభ్యులతో పాటు తానుకూడా అభిప్రాయపడినట్లును ఇప్పటి ప్రభుత్వ విధానమును బదలు మరొక పంథా ప్రభుత్వము చేపట్టే అంతవరకు గత్యంతరము లేదని పలికిరి.

కొత్త సినలాహోరు ముస్లింలీగు తీర్మానానికి ఒప్పుకోవటానికి మార్పు తెచ్చుటకుకే తాను సిద్ధముగా ఉన్నాననని నాకు నమ్మకము కలుగజేసినాడు

ఇతర పక్షములవారు కూడా సంపూర్ణ ప్రాతినిధ్యం వహించి అధికార పత్రాన్ని పొంది వచ్చేవరకు ఈ నిర్ణయానికి రావటానికి ... సంపూర్ణ ... పక్షములకు అవకాశము అయినా నేను లాహోరు తీర్మానముయొక్క మూల సూత్రాన్ని అంగీకరింపజేయటానికి పాటుబడుట కంగీకరించినాను

సుదీర్ఘమైన సంభాషణల సమయమునందును ఉత్తరప్రత్యుత్తరములలోను మహాత్మునీయభిప్రాయాన్ని పూర్తిగా మహాత్మునితో వివరించినాను. మేము మంచి ... బాగుగ చర్చించుకొన్నాము. నేను మహాత్ముని మార్చలేకపోయినందుకు చింతిస్తున్నాను.

ఈ కారణాలవల్ల మా మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలను విడుదల చేయవలెనని నిశ్చయించినాను

మా ప్రయత్నాలు ఇంతటితో ఆగిపోలేదు ఇది మా అంతిమ ప్రయత్నంకాదని మేము విశ్వసిస్తు ప్రజలు విచారపడరని నమ్ముచున్నాము

వనపర్తి రాజాగారి పట్టాభిషేకము

శ్రీమంతు రాజా రామేశ్వరరావు గారు వనపర్తి సింహాసనమును ఈ విజయదశమినాడు అధిష్ఠించిరి. ౨౦ వేల జనులు కూడియుండిరి. బ్రాహ్మణాశీర్వచనములతో కూడిన దర్బారుతో సభ ప్రారంభమయ్యెను. మరల సాయంకాలము దర్బారు జరిగెను.

సావిత్రీ కన్యాపాఠశాలవారి సన్మానము

హైదరాబాదు కిషన్ గంజులోని తెనుగు మిడిల్ పాఠశాలయగు సావిత్రీ కన్యా పాఠశాలవారు అపూర్వమగు సన్మానము కావించిరి. నగరమునుండి పాఠశాల పెద్దలగు శ్రీ బేలె లక్ష్మయ్యగారు శ్రీ కొత్తూరుసీతయ్య గుప్తగారు శ్రీ శంకర రెడ్డిగారు వెళ్లిరి. వారు నూరురూపాయల విలువ చేయు ఒక ప్రాచీనఖడ్గమును బంగారు పోతగలదానిని శ్రీ రాజాగారికి బహూకరించిరి. వరియు ఉర్దూలో ఒక సన్మానపత్రమును శంకరరెడ్డిగారు చదివిరి. తెనుగులో ఒక సన్మానపత్రమును శ్రీకొత్తూరుసీతయ్యగారు చదివిసమర్పించి ఖడ్గాన్ని బేలెలక్ష్మయ్యగారు సమర్పించిరి. సభ్యులంతా ఈ అపూర్వవు కానుకను చూచి చకితులైరి. శ్రీ రాజాగారు చాలా సంతోషించిరి.

రాజాగారి బంగ్లాలోని మైదానములో పెద్దడేరాలను నిర్మించి అందు సభలు చేసిరి. రెండుదినాలు వైభవముగా అభిషేకోత్సవము జరిగెను.

రైతులకు ౨౦ లక్షల భూమిపన్ను బాకీలను రాజాగారు మాఫీ యిచ్చిరి. ప్రజలిచ్చిన కానుకలనుంచి ఒక ముసాఫిరు ఖానా కట్టించు ఏర్పాటు చేసిరి

హైదరాబాదు సంస్థాన ఆయవ్యయ పట్టి

(౧౩౫౪ ఫసలీ సంవత్సరములో హైదరాబాదు ప్రభుత్వంవారి ఆదాయ వ్యయము లెట్లుండునో వాటి అంచనాపట్టీని (బడ్జెటును) ప్రకటించినారు. అందలి ముఖ్యమైన పద్దులను ఇందు చూపించుచున్నాము.)

అంకెలన్నీ లక్షలలో చూపించినారని గ్రహించవలెను. చుక్క తర్వాతిది వేలని గ్రహించవలెను. ౪౧.౨౦ అని అంటె ౪౧ లక్ష ౨౦ వేల రూపాయలు. ౧౪౩.౨౫ అంటే ౧౪౩ లక్షల ౨౫ వేలు అనిఅర్థం. ౩౦౩.౦ అంటే ౩౦౩ లక్షలని అర్థం. వేలు ఏమీలేవు.

ఆదాయం పద్దులు

వివరము	౧౩౫౩ లో	౧౩౫౪లో అంచనా
భూమిపన్ను	౩౦౩.౦	౩౦౫.౦
అడవులు	౫౧.౦	౫౪.౦
సుంకము	౨౪౨.౦	౨౦౦.౦
కల్లు సారా	౨౯౦.౦	౪౨౪.౦
నల్లమందు గాంజా	౨౫.౦	౩౬.౦
స్టాంపులు	౨౪.౫౦	౨౦.౩౧
కాగిదంనోట్లు	౫౩.౧౯	౬౫.౦
టప్పా	౧౭.౫౦	౨౨.౧౫
రైల్వేలు	౨౬౫.౯౨	౨౩౭.౩౭
అధికలాభాలపన్ను	౯౦౦	౯౦.౦
మొత్తము	౧౫ కోట్ల	౧౬ కోట్ల
ఆదాయము	౩౨ లక్షలు	౬౪ లక్షలు

వ్యయ పద్దులు

	౧౩౫౪ లో అంచనా
ఆబ్కారీ	౩౬.౧౬
టప్పా	౧౬.౦
ము. ఘ. వ. నిజాంగారికి చెల్లింపు	౫౦.౦
యువరాజులకు చెల్లింపు	౧.౨౦
సైన్యము	౬౩.౬౪
పోలీసు	౬౬.౦
విద్య	౧౪౫.౯౭
వైద్యం	౫౩.౯౨
పశువైద్యం	౬.౩౦
మునిసిపాలిటీలకు	౨౫.౬౯
బంగ్లాలకు	౯౬.౯౪
యుద్ధానికి	౧౪౩.౨౫
జీతాల హెచ్చింపు	౭౯.౦౩

మొత్తము వ్యయము ౧౪ కోట్లు

గోలకొండపత్రిక

తా ౧౬-౧౦-౪౪ ఆశ్వీజ శు ౧౫ సోమవారము

భిన్నజాతి సిద్ధాంతము

గాంధీ జిన్నా భేటీ భగ్నమయినది. అయినందుకు విచారపడిన వారే తక్కువ. సంతోషపడిన వారే యెక్కువగా కానవచ్చుచున్నారు. హిందువులు పాకిస్తానను కోరలేదు. జాతీయ ముసల్మానులు కోరలేదు. సిక్కులు కోరలేదు- క్రైస్తవులు కోరలేదు. ఒక్క జిన్నా ముస్లింలీగే కోరినది అకోరికకూడా అస్పష్టమై అంతరార్థముతో కూడినదయియున్నది. ముస్లిములు ఎక్కువగానుండు ప్రాంతాలలో దేశీసంస్థానాలు చేరవట- ఇప్పుడు కాశ్మీరము చేరకపోవచ్చును. లీగుఆర్భాటాలకే పాకిస్తాన్ ఏర్పడితే అదేర్పడిన కొద్దికాలములో కాశ్మీరం సంస్థానముగా ఉండకుండా మాయమైతే ఎవ్వరున్నూ ఆశ్చర్యపడగూడదు. ఇక ముస్లిము ప్రభువులు రాజ్యం చేసే రాజ్యాలేమవుతవోయేమో? ఇదంతా అట్లుండనీ- గాంధీ జిన్నాల సంభాషణలన్నీ ఇప్పుడు విమర్శించుటలేదు- అందొక విషయాన్నిగూర్చియే చర్చించుచున్నాము అదిభిన్నజాతి సిద్ధాంతము-

"మా భేటీ కేవలం భిన్నజాతి సిద్ధాంతముపైననే భగ్నమయిపోయింది" అని గాంధిగారు తెలిపినారు. ముస్లిములు ప్రత్యేకజాతియని అందరున్నూ ఒప్పుకొనండి ఒప్పుకొననివారు మాకు సరిపడనివారని ఘాటుగా ఈ అయిదారేండ్లనుండి ముస్లిములీగువారు ప్రచారము చేయుచూవచ్చినారు. ఖాయిదె అజముజనాబ్ జిన్నా సాహెబుగారు హైదరాబాదుకు ఇత్తెహాదులవారి గడబిడల కాలములో వచ్చియుండినప్పుడు కెం డుపన్యాసాలు జాడించి పోయియుండిరి. అందు ఇదేముచ్చట చెప్పియుండిరి. భారతీయ ముస్లిములు భిన్నజాతివారు అని వారన్నారు. అది చిత్రములో చిత్రము ఆశ్చర్యములో ఆశ్చర్యము. ఇబన్ సౌదు, రజా అలీ, ముస్తఫా కమాల్ పాషా, అమాట అంటే చెల్లుతుంది. వారివి స్వతంత్ర దేశాలు- వారికి ప్రత్యేక భాషలు కలవు. వారికి ప్రత్యేక జాతీయత కలదు- కాని భారతీయ ముస్లిములు భిన్నజాతివారమనుట హాస్యాస్పదము జాతికి స్వాతంత్ర్యము, ఏకదేశము, ఏకభాష, ఏకమతము ప్రధాన లక్షణాలని కొన్నాళ్లు రాజకీయ శాస్త్రులు అంటూవచ్చినారు- అదిప్పుడు కొన్నిమార్పులు జరిగినవి. అందు భాష మతము అంత ప్రధానము కాదన్నారు. ఇంగ్లండులో యహూదీలే ప్రధాన రాజ్యాంగ నాయకులు. చీనాలోని ప్రధాన నియంతయగు చాంక్ షేకుగారిమతము ఇప్పుడు క్రైస్తవమతము. రష్యాలో భిన్నభాషలవారున్నారు- అట్లున్నను ఇంగ్లాండు, చీనా రష్యా ప్రత్యేక జాతికల దేశాలు కావని యెవరైనా అంటారా?

ముస్లిములు హిందువులు భిన్నభిన్న జాతులవారు కానేకారని మహాత్మా గాంధీగారంటారు, ఈ రెండు మత వర్గాలు బరాబర్ భిన్నజాతులే అని ఖాయిదే ఆజంగారు బల్లగుద్ది వక్కాణించుచున్నారు- గాంధీగారి వాదము సబ్బుతేరు వుతోన్నా ...

"ప్రపంచ చరిత్రలో నెక్కడను ఇట్టి సిద్ధాంతాన్ని నేను చూడలేదు. కొందరు మతాంతరులై తమమూలజాతికి భిన్నించిన జాతివారమని చెప్పుట ఎక్కడా చూడలేదు- ఇస్లాం హిందూదేశములో ప్రవేశమగుటకు పూర్వము ఈ దేశములో ఒకేజాతి యుండినచో దీని సంతానములోని చాలామంది ఇస్లాం మతం పుచ్చుకున్నప్పటికిన్నీ ఒకేజాతిగా ఉండితీరును- మతంమారితే జాతిమారుతుందా? ఈ దేశమంతా ఇస్లాంపుచ్చుకుంటే అప్పుడు రెండు భిన్నజాతులకు మారుగా ఒకేజాతిగామారిపోతుందా? బెంగాలీలు, ఒఢ్రులు, ఆంధ్రులు, తమిళులు. మహారాష్ట్రులు, గుజరాతీలు, తమ తమ ప్రత్యేకతలను ఇస్లాంలో చేరిన వెంటనే పోగొట్టుకొంటారా?" ఈ వాదానికి జిన్నాగారి సమాధానమేమనగా "౧౦ ౧౦ కోట్ల మందిమి వేరే జాతివారం- మాకు భిన్నమైన సంస్కృతి, నాగరికత, భాష, వాఙ్మయము, కళలు, పేరులు, గుర్తులు, భావనాసులు, నీతులు, ఆచారాలు, పండుగలు, చరిత్ర, కోరికలు వగైరాలు అన్నీ వేరువేరే!!" ఈ వాదమునకు కాళ్ళులేవు. ముఖములేదు- దీని నే మొండివాదం: వితండవాదం అని తార్కికులంటారు- భారతీయ ముసల్మానులలో నూటికి ౯౦ నుండి హిందువుల నుండి ఏర్పడినవారు జిన్నా. ముత్తాతనో అతని తాతనో గుజరాతీహిందూ బనియా! ఇప్పుడు ముస్లిం జిన్నా నేను భిన్నజాతివాన్ని అంటాడు- మాకు వేరేభాష ఉన్నదంటాడు- కష్టపడి యిటీవల జిన్నాసాబుగారు ఉర్దూ నేర్చుకొన్నారు- అందు అన్నీ తప్పులే! వారి మాతృభాష గుజరాతీ, జిన్నా మాతృభాషగతియే యిట్లున్నది- భారతీయ ముసల్మానులలో నూటికి ౫౫ నుండి మాత్రమే ఉర్దూ మాట్లాడేవారు అనిచెప్పవచ్చును తక్కిన వారంతా తెనుగు మళయాళి తమిళం, కన్నడం, బెంగాలీ, మరాటీ, పుష్తూ, సింధీ, గుజరాతీ, భాషలు మాట్లాడుతున్నారు. భిన్నమతమయినా హిందూముస్లిములలో విభిన్నత లేకుండెను. ముస్లిం పీరీలను గోరీలను, హిందువులలో పలువురు కొలిచినారు. ఉరుసులు చేయించినారు: "కందూరు" చేయించినారు- పలువురు ముస్లిములు హిందూ సన్యాసులకు శిష్యులైనారు- పలువురు బ్రాహ్మణులచే పితృతర్పణాలు చేయించినారు- నర్సోబాను పలువురు కొలచునారు- అమ్మవార్లను ముస్లింతల్లులు ఎల్లమ్మను సుంకులమ్మను కొలిచినారు- లీగువంటివారు ఇత్తెహాదుల్ ముస్లిమీన్ వంటివారు విభిన్నతను తమకర్తవ్యములలో ఎత్తిచెప్పి కేవలం ముస్లిములలోనే కాక హిందువులలోను పరస్పరముగా పీరీలను కొలుచుటను తగ్గించుకొంటున్నారు ఈ విషవాయువు లీగ్ వ్యాపించితే దేశానికి చాలా అనర్థం కలుగును- "లీగుతీ నస అచరణలోనికి తెచ్చినచో దేశమంతటికి నాశనంతప్ప ఇంకేమి ఉండదు" అని మహాత్ములవారు ముక్తకంఠముతో చెప్పినారు. మహాత్ముడు

విద్యామహాసభకు సెలవు

హైదరాబాదు ప్రజా విద్యా మహాసభకు ప్రభుత్వమువారు సెలవిచ్చినారు. సభ జరుగు తేదీలు ముందుగా తెలుపబడును.

గాంధి జయంతి

ఆంధ్రజాతీయ పక్షము ఓరుగల్లు

(ఓ. వి)

ఓరుగల్లు ఖాదీ ప్రచారసంఘమువారి గాంధి జయంతి కార్యక్రమము ఈనాడు ౨౮-౯-౪౪ ఉదయం ౭ గం|| లకు ప్రారంభమైనది. ఈ సభకు ఓరుగల్లు బట్టలవర్తక సంఘ కార్యదర్శి శ్రీ రాచం దత్తాత్రి గారు గాంధీజీ ఫోటోకు ఆవిష్కరణ గావించుచు యీ క్రింది విధముగ చెప్పిరి.

"నేటి మహాత్ముడు భగవత్స్వరూపుడు స్వరాజ్య సారథి మూగప్రజల నాయకుడు ... నేటి మహాత్ముని జన్మదినోత్సవము ... అతని సత్యఅహింసలు ... ఆత్మశక్తి రాజ్యములు జయించగలవు ... అతని సిద్ధాంతములు ... ప్రపంచ శాంతికి ... జన్మదినోత్సవము చేయుచున్నాము ... భగవంతుడు సాయపడుగాక!

పిదప శ్రీ యం యజ్ఞరాజలింగంగారు గీతాపారాయణము గావించిరి ఆశ్రమ ప్రార్థనయు వందేమాతరం గీతములు యీనాటి కార్యక్రమమున ప్రారంభములో నిర్విఘ్నముగ జరిగినవి.

గాంధిజయంతి.

మానుకోట

అఖిలభారత చరఖాసంఘమువారి ఆదేశానుసారము ఆగన ఓరిజాలే యందు ఆఫీసులో సభావేశము ఏర్పాటుచేయునప్పుడు పురప్రముఖులు కొందరు హాజరైనారు. సమావేశమునకు అధ్యక్షతవహించుచు ... గోపాలరావుగారు ... మహాత్ముని పటమునకు పుష్పహారమర్పించిరి ... మల్లికార్జునరావుగారు గాంధి జీవితమునుగురించి ఉపన్యసించిరి తర్వాత పలువురు ఉపన్యసించుచు ... ప్రార్థనతో సభ ముగిసెను.

ముస్లిములకు నిజమయిన సేవకుడు- అతడు సత్యవాక్య పరిపాలకుడు- అతని మాట అబద్ధమని అనజాలము- అతడెంతో దూరమేగి లీగుతో సంధిచేసుకొనగోరెను- అతడు ప్రాధేయపడుకొందఱి అతన్ని నిరాకరించి తృణీకరించినారు- ఇది ఉభయవర్గములకు ఉత్తమం దేశానికి క్షేమకరంకాదు- జిన్నాగారు దేశభక్తితోనే బేరమాడినారు- దేశభక్తికి వ్యాపారానికి మధ్య అనేకయోజనముల దూరము. దేశం ఇంకాకొన్ని శతాబ్దాలుకాకున్నా దశాబ్దాలయినా గులాం దేశముగా ఉండవలెనని లీగువారు కోరితే అట్లేకాగలదు- చరిత్రముందు కాలములో తన నిష్పాక్షిక భావాన్ని శిలాశాసనముగా వ్రాసియుంచి తీరును-

ఆంధ్రమహాసభ నూతన నియమావళి

(శ్రీయుతులు నరసింగరావుగారు తమ రయ్యత్ పత్రికలో వ్రాసిన వ్యాసానికనువాదం)

ఆంధ్రమహాసభకు నియమావళి ప్రశ్న పదవ సంవత్సరము సిరిసిల్లలో జరిగిన ... చిలుకూరులో జరిగిన ఆంధ్రమహాసభలో శ్రీ రావి నారాయణరెడ్డిగారి అధ్యక్షతన సవరింపబడినది. మళ్ళీ ఆదేనారాయణరెడ్డిగారి అధ్యక్షత క్రింద మూడేండ్లలోనే భువనగిరి సమావేశములో ... సవరణలు నియమావళిలో జరగడం విచిత్ర సంఘటన అనిపిస్తుంది,

మనఆంధ్రమహాసభ నియమావళి ప్రకారంకూడా సవరణలకేక మార్పులు చెప్పడానికి ఒక పద్ధతి ఒక విధానం ఏర్పాటు చేయబడి యున్నప్పటికీ ... నియమావళి ... మార్పులు ...

నియమావళిలో ముఖ్యమయిన సవరణలు చేయ. దానికిపూర్వం ఆచారప్రకారం ప్రజాభిప్రాయం తీసుకుంటారు, దానికి గాను అసవరణలను ముందుగా పత్రికలలో ప్రకటిస్తారు వాటిమీద ప్రజాభిప్రాయం వెల్లడించుట్కు అవకాశం యిస్తారు అంతేకాని ... సవరణలను నియమావళిలో ఎక్కించుట ఎచ్చటను మామూలు కాదు ... తమకు దొరికిన అవకాశాన్ని పూర్తిగా వినియోగించి తమ చిత్తంవచ్చినట్లు నియమావళిని మార్చివేసి ... అంగీకరింపచేసినారు ఆమోదింపబడినవి అన్నారు ... ఇది కామరేడు భాయీలు (ప్రజాస్వామ్యం) (కామరేడు మహావధ పత్రి) ఈ ప్రకారం సవరింపబడ్డ నియమావళిని చేసి ఆంధ్రమహాసభ నెత్తిపై రుద్దుతున్నారు ... వాయిస్తారు!! ఆంధ్రమహాసభను తీసుకుపోయి ప్రజల్లో కలుపుతున్నామనీ అంతకు యీనవసరణలను చేసినామనీ ప్రజాసంస్థగా చేస్తున్నామనీ!

ప్రజాసంస్థ అనేమాట యెంతో యింపుగా వుంటుంది ... మనస్సు సందేహించేదు.

ఒక్క హైదరాబాదులోనేకాదు భారతదేశంమొత్తంమీద హైదరాబాదులోని ఆంధ్రమహాసభకు సాటైన ప్రజాసంస్థ యెక్కడా లేదనే దకపిస్తుంది. కాంగ్రెసుపుట్టి అరవైసంవత్సరాలైనది ... తగ్గించలేదు, కాని ఆంధ్ర మహాసభయొక్క నేటి నియమాలు సంవత్సర చందాను పావలా ... ఒక్కసారిగా అణాకు తగ్గించినారు

ఏయితరయ్యా ఇంకెచ్చో చేరవుంటే సంఘంలో ఎక్కువవర్గాలు ... ముఖ్యంగా వ్యవసాయకూలీలు సంవత్సరానికి పావలా యివ్వలేరు ఆంధ్రమహాసభలో ఎక్కువగా ఆ కూలీలనే చేర్పించాలని మా అభిప్రాయం అంటారు

మనదేశములో కూలీల దారిద్ర్యం, వాళ్ళ ఆర్థికఆదాయత్వం జగత్ప్రసిద్ధం ఎవ్వరూ కాదనరు ... సానుభూతి చూపించవలెనన్న ... దృష్టి చాలా ... వివాహం ... ఆర్థిక ... ఎట్లాతీర్చాలి ఆకిదే కీలకమైన సమస్య, ఎవ్వరూ కాదనరు.

ఆంధ్రమహాసభంటే కేవలం కూలీ సంస్థ ... ఆంధ్రులకు ఏకైక రాజకీయసంస్థ ... ప్రత్యేక కూలీల ... ఆంధ్రమహాసభ ... ఆంధ్రమహాసభను కూలీలపరం చేయడం అనే కిమఅర్థం లేదు,

దేశముయొక్క ఆర్థిక రాజకీయ నాయకత్వాన్ని ... స్వీయసంఘ ... ఆధి ... కూలీ పరం చేయడం యింతవరకు సమంజసమో: అవి ఏ యోగ్యమో ఆలోచించాలి.

... సంవత్సరాలనుండీ నిశ్శబ్దయత్నంచేస్తూ యీ వ్యవసాయ కూలీలకన్నా యెక్కువకష్టపడి పనిచేస్తూ భగీరథప్రయత్నాలు చేస్తున్న ... వర్గం ఇప్పటివరకు ఇతరవర్గాలకు ... రాజకీయకార్యకర్తల ... వారి యేడుక్కను. కూడా యీ కార్యకర్తల ... నాయకత్వం లేనిది సాగదంటే.

పరిస్థితులిట్లాయుంటే అన్నివిషయాల్లోను ... తెలంగాణపు వ్యవసాయ కూలీలను ... సంబంధించిన ... అఖిలతెలంగాణపు ... కూలీలనోట్లో నాలుకలేనివారు ... దేశీయ

కరువుకాలంలో ధాన్యాన్ని మంటిపాలు చేయడమా?

అసెంబ్లీలో ఆహార సమస్యపై చర్చలుసాగును.

ఉపాధ్యక్షులైన శ్రీ అభినవంద్రదత్తగారు కాబోవు కేంద్రశాసనసభ సమావేశంలో మరి నాలుగు అధికారిక తీర్మానాలను ప్రతిపాదింప నున్నారు- అవియన్నియు ఆహారసమస్యకు సంబంధించినవే

అందులో ఒకటి:- చెడిపోయినపిండి, మైదాలు గూనివడ కంటశాలలో ప్రభుత్వంవారి యధీనము లోనున్న ౧౫౦౦ మణుగులపిండి మైదా మనుష్యులు తిండికి పనికిరాని స్థితిలో నష్టపడి ... కమునక పాడైపోయిన ఆహారపదార్థాన్ని ఆహారానికి గాక మరో ఉపయోగానికై ... ప్రభుత్వంవారు అమ్మివేయుచున్నారు

రెండవది.- దేశములో మూడలెట్టిన ఆహారపదార్థాలకు సంబంధించినది దీని ఉద్దేశమేమనగా బెంగాలుకు పంపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం (౧,౧౨,౬౦౦) మణుగుల ఆహారపదార్థాన్ని ప్రోగుచేసింది కాని బెంగాలుకు పంపలేదు ఇప్పుడు వీరేమనిగు అధికారులుకూడా ఈ పదార్థాలను స్వీకరించటంలేదు ... మనుష్యులు ఉపయోగించేట్టులేదు గతసంవత్సరమునుంచి ... ఈ ధాన్యం బెంగాలుకు పంపినట్లయితే (౮౦,౦౦౦) మంది ఒక్క సంవత్సరము పాటు ఆ ... శ్రీ దత్తగారు అభిప్రాయపడుచున్నారు

ఇక మూడవ తీర్మానము:- కల్కత్తాలోని ... వసతిలో జరిగిన ఆహారపదార్థాల నష్టమును గూర్చియు, నాల్గవ తీర్మానము ... గార్డనులో ఆహార పదార్థాలను పాడు చేయుటను గూర్చియు గలవు

౨౦౦౦౦రూ॥ దానము.

బొంబాయి ... విద్యామహాసభలో హైదరాబాదు మహామాత్యులగు నవాబ్ ఛత్తారీ సాహెబ్ గారు హైదరాబాదు ప్రభుత్వ పక్షాన ఇరువది వేల రూపాయీలు చెక్కుమహాసభవారికిచ్చి వేసి;

శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారి అస్వస్థత

అకోలాలోవున్న శ్రీ కే. జి. ... బంధువులకు టెలిఫోను ద్వారా ... శ్రీసుబ్రహ్మణ్యశాస్త్రిగారు ... అస్వస్థులైనారని తెలియచెప్పినారు.

కిష్టసమస్యలను ఎప్పట్లో అరికట్టి దిద్దుకోవలెను ... నివారణ చేయడమే ప్రస్తుతప్రధాన సమస్య వాటికోసం ప్రత్యేక ఉద్యమంటివచ్చు ఉద్ధరించవచ్చు. కాని ఆంధ్రమహాసభ యాజమాన్యాన్ని వ్యవసాయకూలీలపరం చేయడం అంటే పేర్పమోదకెక్క పెట్టజాలిన కొంద్ర నియంతృత్వం ఆంధ్రమహాసభకు అంటగట్టడమే

కూలీలకు అరచేతిలో స్వర్గమును చూపించే కర్త యీ నియంతలను వెన్నతో పెట్టింపచెయ్య ... మొదటినుంచీ అరితేరినవారు అయితే ఆంధ్రమహాసభలో వచ్చే ప్రధానసమస్యలను పరిష్కరించే అధికారం యీ అణాసభ్యులం కలిగి యుండరుకాని కొంతమంది ఎన్నుకొని అ అధికారాన్ని యిచ్చేవీలే. ఇక యీ ఎన్నుకోబడే ప్రతినిధుల యోగ్యతలను విచారిద్దాం. (ప్రస్తుతనియమావళి దృష్టిలో) ఇదిచాలా ముఖ్యమైన విషయం

ఎన్నుకోబడిన ప్రతినిధులు ఓటర్లలో ఎక్కువ సంఖ్యయొక్క ప్రతిబింబములేక ఛాయలనే సంగతి అందరూ అంగీకరించినదే. అట్లా ఉంటేనే గానిఓటర్లయొక్క అభిప్రాయాలను యధార్థంగా వెల్లడించజాలరు, లేకపోతే ఎన్నికలు గౌరవం లేని ... ఆంధ్రమహాసభ ఈ వ్యవసాయకూలీల ... పవిత్ర ఉద్దేశము!!

తెలంగాణములోని ఆంధ్రులందరి సర్వతో ముఖాభివృద్ధియే ఆంధ్రమహాసభ ప్రధానోద్దేశ, ఈ ఉద్దేశం ఒక్కఅణా వ్యవసాయకూలీ సభ్యులు మెజారిటీతో నెరవేరుతుందా? నెరవేరగలదా? దానివల్ల ఆంధ్రమహాసభ ప్రధాన ఉద్దేశమే విచ్ఛిన్నమైపోతుంది, ఇదేనా ప్రజాసంస్థంటే!! ఇదేనా ప్రజాస్వామ్య అంటే!

రాజ్యోత్పసంతతిని సంతోషపరచునదిగను
ఆరోగ్యకరమైనదిగను తయారుచేయుచున్నది

శిశువులయొక్క మృదువైన జీర్ణకోశములను దృఢపరచును. మరియు వారిని అన్నివిధములైన శిశురోగములనుండి కాపాడును పండ్లు వచ్చునపుడు కలుగు జబ్బులకు చాలా ప్రయోజనకరమైనదని ఋజూవింపబడినది.

అన్నిచోట్లను దొరకును

తయారుచేయువారు:—

హైదరాబాదు కెమికల్ అండ్ [illegible] వర్క్సు లిమిటెడ్

Khan andsons) హైదరాబాదు - దక్కన్

పూర్తిగా నమ్మిచేసి కొనుగోనుడు

'[illegible]' (ట్రేడ్ మార్కు)

[illegible]

1 [illegible] మందులు [illegible] నివారించును.
2 [illegible] పూర్తిగా [illegible].
3. మరియు [illegible] చేయును. [illegible]

జాండు ఫార్మావర్క్సు లిమిటెడ్ బొంబాయి.

నైజాం రాష్ట్రపు ఏజంట్లు
[illegible] అండ్ కో., సికింద్రాబాదు

సరస్వతి పాకెట్ డిక్షనరీ

[illegible] సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగు [illegible] 1-8-0

సంపూర్ణ భక్తవిజయము

పేజీలు 640 వెల 6-0-0

[illegible]

వస్తుగుణ ప్రకాశిక

పేజీలు 1168 వెల [illegible]

[illegible] రూ. 5-0-0 [illegible]

నేటి ఉత్తమ నాటికలు

వెల 1-00

నాటికల ఎంథాలజీ. తెనుగులో [illegible]

సంపాదకులు:- శ్రీ [illegible] కృష్ణమూర్తి, ఎం. ఏ. గారు

తెనుగులో నేటివరకు వచ్చిన [illegible] సంగ్రహము.

నవలలు-నాటకములు-కథలు

[illegible]

[illegible] వుస్తకములు [illegible]

నేషనల్ [illegible]
61 [illegible] 1527

గర్భనిరోధిని

స్త్రీలకు గర్భంరాకుండా వుండుటకు 1,2,సంవత్సరములకు రూ. 3, 4, సంవత్సరములకు రూ 1.లు [illegible] గర్భంరాకుండుటకు. రూ 25లు వి.పి. 0-12-0లు [illegible] రూ10-

నపుంసకతైలం

అంగము చిన్నదై, నరములు బలహీనతగలిగి స్త్రీ సంభోగము చేయలేనివారికి [illegible] 1సీసా రు10 వి.పి.0-12-

బంగారు నపుంసక తైలము

యిది [illegible] 10రెట్లు అధికముగా [illegible] సీసాకు 25 వి.పి.0-12-0 [illegible]

[illegible]

డాక్టర్ రత్నం అండ్ సన్సు మెడికల్ హాల్
252 బి [illegible] హైదరాబాదు (దక్కన్)

Namco Superior Soaps

BAR NAMCO BAR

NAMCO PRODUCTS INDIA
[illegible] SECUNDERABAD

ప్రాణనాథ ఫార్మసీ

పవిత్ర-సుధారిణి (స్త్రీలకు గర్భప్రసాదిని) [illegible] తెలుపు, ఎరుపు, పచ్చని ప్రదర సంబంధములకును రామబాణము. నూతనమే కాక పురాతనవ్యాధినికూడ గ్యారంటీగ కుదుర్చును. [illegible] వెల రూ. 2-8-0

పుష్టి సుధా చూర్ణము [illegible] స్వప్నములో వీర్యము పోవుచున్న[illegible] చూర్ణము దానిని గట్టిపరచి శక్తి కలుగజేయును. ఎటువంటి [illegible] గట్టిగా జేయును [illegible] వెల రూ. 2-8-0

సోజాక్ శత్రు [illegible] భయంకరవ్యాధి [illegible] ఎరుపు తెలుపుశగలను గ్యారంటీగా బాగుచేయబడును. వెల రూ 2-8-0

ఏజంట్లకు మందులను యీ క్రింది అడ్రసుకు వ్రాయుండి. వీరిమందులు అన్నిచోట్ల దొరుకును
సోల్ ఏజంట్లు—

నళినీకాంత్ అండ్ బ్రదర్సు

3199 పాతజెయిలురోడ్డు, సికింద్రాబాదు - దక్కన్-
ఏజంట్లు—కె. పుల్లయ్య, యం. రాములు, మహబూబునగరము

సంతకుసుమాకరము

మధుమేహ రోగులకు అత్యుత్తమమైనది

మధుమేహము, అతిమూత్రము, రాచకురుపులు, మూత్రములో [illegible] స్త్రీలకుసుమరోగము మొదలగు సమస్త మూత్రనాళవ్యాధులను హరించి, శరీరము [illegible] రూ. 30 లు [illegible] ఖజ్జలి, ఆసవ, అరిష్ట, లేహ్యచూర్ణములు దొరకును. రూ 150 రకములమందుల [illegible] ఉచితము

[illegible] అగ్రహారము, [illegible]
వరంగలు ఏజంట్లు.- సుసుభా మెడికల్ వర్క్సు, రామన్నపేట వరంగల్-
సికింద్రాబాదు .. పి. [illegible] 2923 [illegible] సికింద్రాబాదు.

ఈసంవత్సరము [illegible] వస్త్రములు లభించును దసర పండుగలకు

దీపావళి పండుగలకు తదితర పండుగలు వివాహముల కొరకు

[illegible] రకముల (వస్త్రములు) కాంచీపురం, సేలం, కోయంబత్తూరు తదితర ప్రఖ్యాతిజెందిన దేశముల చీరెలు కావలసిన రంగులు [illegible]

గజాలు 6 7 8 9 లో దొరకును

పురుషులకు సంబంధించినవి కోటింగు [illegible] సూటింగు షర్టింగు అన్నిరకములు యెక్కువ సంఖ్యలో [illegible] ధరలు నమ్మకమయిన బేరము [illegible] ఒకసారి తప్పక చూడుడి.

ఆర్. పెంటోజీ, బట్టల దుకాణము
పత్తరుగట్టి, హైదరాబాదు - దక్కన్

అరబ్బుల దుండగాలను ప్రభుత్వం అరికట్టవలెను

చున్నీలాలు వధపై చర్చలు

చున్నీలాలు అడ్వకేటుకు అరబ్బులు చంపిన అరబ్బులకు ఏమీ సంబంధంలేదు, నిరపాయకులగు చున్నీలాల్‌ను అరబ్బు నడివీధిలో చంపెను. గత ఆదివారమునాడు హైకోర్టులో ఒకదినము సెలవు ప్రకటింపబడెను, ఆసందర్భమునందు వకీళ్ళ సభలో అరవముదయ్యంగారు, ఒకేశిగారు, శ్రీకిషన్ గారు మాట్లాడిరి. ఒకేశిగారిట్లనిరి. "ఇది ఇస్లామిప్రభుత్వం దీనిబాధ్యత ప్రజాప్రభుత్వముకంటె చాలా ఎక్కువగావున్నది. మాఇస్లామియా హుకూమతు ఇట్టి దుండగాలను ప్రత్యేకశ్రద్ధతో అరికట్టవలసి వచ్చియున్నది. శ్రీకిషన్ బారిష్టరుగారు అరబ్బుల దుండగాలనుగూర్చి ఇట్లు మాట్లాడిరి. "రాయి చున్నీలాలుగారి వధయొక్క పరిస్థితులు చాలా విచారకరమైనవి. ఇంతకుముందెప్పుడును ఇట్టి ఘోరం జరిగియుండలేదు. బాటుపట్టుకొనిపోవు రిక్షపై అకస్మాత్తుగా పడి వెనకనుండి అకస్మాత్తుగా బాకుతో పొడుచుటు, ఆపిల్లలతో మాట్లాడుచుండగా చంపివేయుట ఇదివరకు జరిగియుండలేదు. మనప్రభుత్వము శాంతికి కాపాడుటకై తగు ఏర్పాటు చేయజాలదని బయటి గారుకొంటూ లేదా నేను చెప్పజాలను. ఈ ఉన్నతన్యాయస్థానము ప్రత్యేక శ్రద్ధవహించి వకీళ్ళయొక్కయు అధికారులయొక్కయు ధనమును ప్రాణములను రక్షించు ఏర్పాట్లు సర్వవిధాలా చేయవలెను. తన మండలములో దుండగాలను నిరోధించుటకు ఒక మేజిస్ట్రేటు అధికారమున్నప్పుడు ఇంత హైకోర్టు తలిస్తే ఏమిచేయజాలదు. ఇట్టిఘోరాలు ఎట్లు సంభవమయ్యెను? ఆకారణాలన్నీ తెలుసుకొని సమయమునకు [illegible] చర్చలు [illegible]"

ప్రధాన న్యాయమూర్తులు ప్రత్యుత్తరమిస్తూ తాము వకీళ్ళకోరికను ప్రభుత్వానికి తెలుపుదుమనియు తమ వశములోనుండువరకు తాము న్యాయమునే ప్రసాదింతుమనియు తెలిపిరి.

వకీళ్ళ అంజుమనులో ఇట్టిసంఘటనలు మరల జరుగకుండా ప్రభుత్వమువారు తగిన ఏర్పాట్లు చేయవలెనని తీర్మానించిరి.

గతవారము చారుకమానులో రాయి గణపతిలాల్ అడ్వకేటుగారి అధ్యక్షతలో ఒక సభచేసి ఆయన అరబ్బులు ఆయుధములనుధరించి [illegible] ప్రస్తుతము [illegible] కనుపించినారని నిరాయుధులుగా [illegible] సభలో సుదీర్ఘ [illegible] తర్వాత తీర్మానించబడెను.

రాయి చున్నీలాల్ అడ్వకేటుగారు హత్యచేయబడినందుకు హైకోర్టు న్యాయవాద [illegible] [illegible] ఇట్టి [illegible] ప్రభుత్వమువారు ప్రార్థిస్తూ నిరోధించ గలరని ఈసభవారు ఆశించుచున్నారు.

ఫేక్టరీ గోడపడి 3 గురు చనిపోవుట

(ఓ. వి.) మధిర ౨౨-౯-౪౪

౧౯-౯-౪౪ తేది పగలు ౧౧గంటల సమయమున మధిర ఫేక్టరీలో బియ్యపు కూలీలు మూటలు కొట్లోపున్న చేరుస్తూనుగ కాయతీయు చుండగా అకస్మాత్తుగా గోడ విరిగిపడి మంగలటి చిన్న నాగయ్య, ముసునూరు చెన్నప్ప అను యిద్దరు గోడక్రింద పడి చనిపోయిరి; యాదాల చిన్నకొండప్ప మాత్రము గోడ పడుమామీద పడినందున తీయుటెత్తుటకి చనిపోయెను, యావాల రాయప్పకుమాత్రము కాలికి దెబ్బతగిలెను. హాస్పిటల్ లో చేర్పించబడెను. మొత్తం 3 గురు చనిపోయిరి ఒకడు హాస్పిటల్ లో ఉన్నాడు.

పేటపాలెం

సారస్వత నికేతన రజతోత్సవ సభలు

(ఓ. వి.) ౨౨-౯-౪౪

నిన్న సారస్వతనికేతన రజతోత్సవ మూడవ రోజు కార్యక్రమంలో సాయంత్రం నికేతన భవనంలో గొప్ప బహిరంగసభ జరిగింది సభకు పండిత వెంపరాల సత్యనారాయణగారు అధ్యక్షులు, విద్వాన్ కల్లూరి సుబ్రహ్మణ్య దీక్షితులు గారు భారతమాతృస్తవం చేశారు విద్వాన్ పిలకా గణపతిశాస్త్రిగారు కావ్యపఠనం చేశారు ఆంధ్రదేశ గ్రంథాలయసంఘ సహాయకార్యదర్శి శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు సారస్వత నికేతనాభివృద్ధి- స్థాపకులు దాట్ల సుబ్బరాయ శెట్టిగారి దానమును ప్రశంసిస్తూ రజతోత్సవము చేసుకున్న యీగ్రంథాలయమును ఆంధ్రదేశ గ్రంథాలయంగా [illegible] ఏర్పాట్లు చేయవలెనని [illegible] గ్రంథాలయములు అంకిత్య [illegible] ఉపన్యసించారు. అధ్యక్షులు సంపూర్ణ [illegible] ఉపన్యాసం చేశారు, రాత్రి [illegible] జరిగింది.

రఘునాథ్‌ నగర్ ...

ఆబిడ్ రోడ్ హైదరాబాదు దక్కను,

అన్నిరకముల ఫ్యాన్సీ వస్తువులను వ్యాపారములు మరియు సత్వరము పద్ధతులతో [illegible]

[illegible]

ఆర్య సమాజము

సదాశివపేట

గతసంవత్సరమందు సదాశివపేట గ్రామమునందు ఆర్యసమాజము స్థాపించుటకు ఒక వినతిపత్రము (దరఖాస్తు) మౌల్వీ మీర్ అబ్దుల్లాఖాన్ సాహెబ్ మెదకు అవ్వల్ తాలూక్దారు గారి సేవలోకి పంపబడెను అయినను సాలారు మేళములు ఊరేగింపుతో సహా ఓం పతాకముతో [illegible] ఆజ్ఞ యిచ్చుటకు దీనికి ప్రత్యుత్తరము [illegible] నవాబ్ ఉమ్దత్ జంగ్ బహదూర్ [illegible] మెదకు జిల్లా [illegible] ఆర్యసమాజ ప్రధాన [illegible] [illegible] అవ్వల్ తాలూక్దారులో దరఖాస్తు [illegible] దరఖాస్తుపై [illegible] ఆజ్ఞ [illegible] పూర్వము వలెనే ఊరేగింపుకున్నను ఆజ్ఞ [illegible] [illegible] ఈసంవత్సరము [illegible] సందర్భమున ఓం పతాకముతో ఊరేగింపు ఆజ్ఞ [illegible] పూర్వము వలెనే ఊరేగింపు [illegible] ఆజ్ఞ యియ్యబడెను ఓం పతాక [illegible] ఈసంవత్సరము అవ్వల్ తాలూక్దారు [illegible] ఆజ్ఞ యియ్యబడలేదు పూర్వము వలెనే ఊరేగింపు [illegible] [illegible]

సదాశివపేట పరిస్థితులు

(ఓ.) ౧౭-౯-౪౪

[illegible]

ప్రజలకు సౌకర్యమే...

వరంగల్ ౧౯-౯-౪౩

ఈసంవత్సరము వరంగల్లు తాలూకాలో జనులు తిండికి ఎంతమాత్రము ధాన్యములేక మలమల మాడుచూ ప్రాణములు నిలుపని పరిస్థితిలో ఉన్న సమయమందు సర్కారువారు తమ గోదామునుండి జనులకు తిండినిమిత్తము ధాన్యము నిచ్చుటకు గాను సమ్మతించిరి కానీ అట్టిధాన్యము తాలూకా అంతటికి చాలునంతటికిగాను ఏర్పాట్లులేక ఒక సర్కారు గ్రామములో ఒకేదుకాణము ఉండుటచేత ఆదుకాణమునకు దినమొక్కంటికి ౧౦-౧౨ పల్లెలు జొన్నలకు మించినధాన్యము దొరకకుండెను [illegible] తాలూకాలో అట్టిధాన్యము ఇచ్చుటకు జనులు నేలందరు చాలా శ్రమలో వుండిరి. ఇకమట్టు పట్టు గ్రామాదుల సంగతి వేరేచెప్పనవసరములేదు ఏరెండు మూడుఆమడల నుండియో జనులుతమ పనులు వదలుకొని తిండితెచ్చుకొనుటకుగా వచ్చి దుకాణ స్వాయముగా గోదాముకు కాపెట్టుకొని [illegible] ఆటు కూలినాలికిచెడి ఇటుధాన్యము దొరుకక [illegible] ఇట్టికష్ట పరిస్థితిలో [illegible] అదృష్ట వశమున [illegible] కేసర్కారు తహసీల్దారుగా వచ్చిరి వీరు దయాళువులును [illegible] లాభములను ఆగు అలి జనాబు రాంకిషన్‌రావు తహసీల్దారుగారి అభిప్రాయానుసారము తమదయా [illegible] [illegible] నైపుణ్యమును వెల్లడిచేయుచు [illegible] తాలూకా అంతట ధాన్యమును విక్రయించు సెంటర్లు ౧౦-౧౨ ధాన్యము బహుళముగా ఇచ్చిరి. [illegible] జనులు [illegible] జనులయందు ప్రబలియున్న అశాంతి నశించిపోయి ఎంతయో శాంతి నెలకొల్పబడినది. ఈ [illegible] లోగా [illegible] దొరకు చుండెను. ఇప్పుడు సమృద్ధిగా బీదజనులకు సైతము దొరుకునట్లు మంచిఏర్పాట్లు చేసియున్నారు- వీరియొక్క దృష్టికార్య నిర్వాహక నైపుణ్యము చాలావరకు కొనియాడదగియున్నది- వీరి [illegible] దేవుడురక్షించి ఇంకను మహోన్నతపదవికి చెందునట్లు ప్రసాదించుగాక

ఇట్లు
కటంగూరు కేశవరెడ్డి

సైనికులు గ్రామవాసులను కాల్చి చంపిరి

[illegible] అనే గ్రామములో ౧౫ సెప్టెంబరునాడు కొందరు సైనికులకును కొందరు గ్రామవాసులకును ఘర్షణజరిగింది. సైనికులు గ్రామవాసుల [illegible] ప్రేల్చిరి అంత ఇద్దరు చనిపోయిరి ఇద్దరు గాయపడిరి సైనిక పోలీసులు [illegible] బంధించి స్థానిక పోలీసులకు ఒప్పగించిరి. [illegible] డిప్యూటీ మేజిస్ట్రేటు మరియు పోలీసు సూపరింటెండెంటు [illegible] [illegible]

గద్వాలవార్తలు

రాజాగారి రాక

శ్రీ రాజా కృష్ణరాంభూపాల్ గారు బహద్దరు గారు [illegible] నుండి [illegible] జనవరివరకు [illegible] వచ్చి [illegible]

స్కూళ్ళు కట్టుట

[illegible] జాగీరు [illegible] [illegible] కట్టబడినవి. [illegible] కూడ త్వరలోనే కట్టబడును. [illegible] జాగీరు [illegible]

హైస్కూల్ లో హడ్తాల్

[illegible] హైస్కూలులో విద్యార్థులకు [illegible] హైస్కూలులో ఉపాధ్యాయులకు [illegible] హడ్తాల్ [illegible] తాలూక్దారు గారు తమ [illegible] ఉపాధ్యాయులను పిలిపించుటకు ఏర్పాటుచేసియున్నారు.

వర్షములు

ఇక్కడ వర్షములు [illegible] కురిసినవి. పైర్లు [illegible] బాగున్నవి.

గమనిక

ఈ సంవత్సరము మాకార్యాల[illegible] మునుండి. ౧౯౪౪ సంవత్సరము డైరీ[illegible] లుబడుటలేదు. గాన ఆర్డర్లు గాని ఉత్త[illegible] ములుగాని వ్రాయనక్కరలేదు.

ఇట్లు
గోలకొండ పత్రికాలయము

దసరా ముచ్చట్లు

యుగపతి

బతకమ్మ

బతకమ్మ బతకమ్మ ఉయ్యాలో అని స్త్రీలుపాట పాడుతూ దసరా పండుగలో వేడుకలు చేసుకొంటారు. ఇదిమా ఉత్తర సర్కారులో లేదు. రాయలసీమలో కూడా లేదని విచారించగా తెలిసింది. మరి తెలంగాణాలో కూడా అన్ని జిల్లాలలో లేదట. మహబూబు నగరు వరకు దక్షిణంలో, బెజవాడనుండిపరంగల్ వరకు తూర్పులో, లేదని తెలిసింది. అయితే యిదేమిటి? ఈపండుగనే రాయలసీమలో కొన్ని ప్రాంతాలలో 'బొడ్డెమ్మ' అని అంటారట. బతకమ్మ అనే మాటం బదులు బొడ్డెమ్మ అని వాడుతారు. అక్కడకూడా ఇది స్త్రీల పండుగమే. బొడ్డె అనగా రాసి. అనగాపూల రాసి అంటు చేతదీని బొడ్డెమ్మ అని అంటారని అనుకొంటా. బతకమ్మ పండుగలో ఏదైనా ఒక కథ విశేషంగా హరిశ్చంద్రుని కథ పాడుతారు. పసుపు ముద్దనుచేసి పెద్ద తట్టలోపెట్టిదానిచుట్టూ గోపురాకారముగా చెండుపూలను పేర్చుతారు. చెండుపూలనే మాసర్కారులలో బంతిపూలని అంటారు. స్త్రీలంతా కలిసిదాని చుట్టువలయాకారముగా ఆటపాటలతో వినోదించుకొని ఆపూల కుప్పను చెరువులో లేకబావిలో వదలివేస్తారు. పసుపుముద్ద దేవీశక్తి చిహ్నము ఈనవరాత్రులను దేవీనవరాత్రులంటారు. అందుచేత యీవసరాలో శక్తిపూజను స్త్రీలే విశేషముగా చేసుకొనుచున్నారు.

మహబూబు వేడుక

కీ. శే. మహబూబుపాషా సార్థకనాముడగు రాజు ప్రేమ మనుష్యరూపుడు. అతనికి హిందూముస్లిం విభేదాలు లేకుండేనని అంటారు. అతడుకర్ణావతారుడు ప్రపంచములో ఈకాలములో అట్టిదాత పుట్టలేదు. అతడు పురానా హవేలీలో తనపరిపాలనారంభ కాలములో నుండేవాడు. ఒకనాడు దేవీనవరాత్రులలో తనదేవిడీ కనతిదూరములో కొందరు హరిజనులు రాత్రిపూట చెండుపూల తట్టలనుపెట్టుకొని దీపాలు వెలిగించి "బతకమ్మ బతకమ్మ ఉయ్యాలో" అని స్త్రీలంతా కలిసి పాడుకొంటూఉండినారు శ్రీప్రభువుగారు మేడపైనెక్కి దృశ్యము చూచినారు అదేమిటావినోదం అని ప్రక్కనున్న వారినడిగినారు. సర్కారు ఖేడులు బతకమ్మ జల్సా చేసుకొంటున్నారు అని చెప్పినారు. వారినందరినీ ఆదీపాలతో ఆపరికరాలతో ఇటుపట్టుకొని రండు అని ఆజ్ఞాపించినారు. ఆజ్ఞాపరిపాలనమైనది. కీచుగొంతులతో డప్పుల తాళాలతో అమాయికంగా వేడుకలు చేసుకొను స్త్రీలనువారిని చూస్తూఉండినవారి పురుషులనుఅందరినీ ఒంపుగాశ్రీవారిబంగ్లాముందు నిలబెట్టినారు. "ఇక కానీయండి. ఏదీ మళ్ళీ పాడండి. భయపడకుండా పాడండి" అని ఆజ్ఞయైనది. ఆసఫజాహీ ప్రభుదేవిడీ ముందు ఇస్లామీ రాజ్యప్రభువు ముందు ఉర్దూప్రభువుముందు మాలమాదుగుల తెలంగీపాట! శ్రీవారు ఆనందమయులైరాత్రి అయ్యేటిదాక పాటలువిన్నారు. పాటపాడినవారి తట్టలలో ఒకతట్టను నిపూలనుతీయించి అపూల వెన్నెకల అవశేషాలను తట్టనిండాపేర్పించి ఇచ్చి పాడండీ అన్నారు. మళ్లీ మరింత ఉల్లాసంతో స్త్రీలు పాడినారు

ఆశపోంని అశీఅప్రఫీల తట్టతో —రిని పంపివేసినారు అదీమతసామరస్యమంటే. అదీదానమంటే. అదీప్రజాపోషణంటే అదీప్రజారంజన అంటే. మహబూబులీలలు అనంతంగా వింటూఉంటాము. అవిక్రమంగా చెప్పే వృద్ధులు గతించి పోవడంవల్ల నశించిపోతున్నవి. ఎవరైనాఆలీల లన్నింటిని వ్రాసి ప్రకటించితే ఎంతోగొప్ప పని చేసినవారౌతారు.

దసరాఏలవస్తుంది?

దీనికి సరియైనసమాధాన మెవ్వరున్నూ చెప్పరు అందరూ చాలా తెలిసినవారివలెకోతలు కోస్తారు దసరానాడుఉత్తర గోగ్రహణమట. ఆనాడేరావణుడుచచ్చెనట. ఆనాడే మహిషాసురుని కాళీదేవి చంపెనట- పుర్రెకొకబుద్ధి! ఇదీమన పండుగలను గురించిన మనతెలివి! భారతములో ఉత్తర గోగ్రహణము "బహుళాష్టమి" నాడని వ్రాసినారు శుక్లపక్షములోని దసరా బహుళపక్షపుఉత్తర గోగ్రహణంతో ఎట్లు సంధిచేసుకొన్నది- రామరావణ యుద్ధం ఫాల్గుణబహుళ నవమినాడు ప్రారంభమయ్యెను- రావణుడు ఫాల్గుణఅమావాస్యనాడుచచ్చెను. ఇకచెప్పండి రామాయణానికి దసరాకు ఏమైనా సంబంధమున్నదా? అంధేనైవనీయమానో యథాంధః అన్నట్లుగా అంధపరంపరగా దసరానుగూర్చిఎవరికితోచినట్లు వారు మహాపండితులై తెలుపుతూ వుంటారు- వ్రాస్తూఉంటారు. అందరూ కిం అన్నకుండా గప్‌చుప్‌గా వింటూ ఉంటారు-

విజయదశమి

ఈపనిముగో విజయుడన్నదానికి అర్జునుడని అర్థంకాన దసరాకుఉత్తర గోగ్రహణానికి సంబంధమని అంటారు నేతిబీరకాయలో నేయివుంటుందా? ఆశ్వయుజశుద్ధ దశమి సాయంకాలపు గడియను విజయఘటిక అని యందురు. అది రాజులవిజయయాత్రకుశుభసమయము- ఇతరులయొక్క సర్వారంభాలకు శుభకాలము ఇదిదాని రహస్యం-

శమీశమయతేపాపంఅన్నశ్లోకాన్ని ఎవ్వరు పుట్టించినారో-యేమో అందుఅర్జుని పేరున్నందున ఉత్తర గోగ్రహణముతోను అందు రాముని పేరున్నందున రామపట్టాభిషేకముతోనో లేకరామునిచే రావణునిచంపించుటతోనో లంకె పెట్టుచున్నారు- అశ్లోకాన్ని యెవనోవాసిన భావకవి వ్రాసినట్లున్నది-దానిమూలాన పండితులుపరిశోధకులు అందరూ గుంతలోపడినారు-

ఇకముందైనా చదువుకొన్నవారైనా పండుగల లక్షణాలు సరిగా తెలుసుకొని విందులారగించ వలసిందని మనవిచేసుకొంటున్నాను.

— —

చందాదారులకు గమనిక

మీకు మాకార్యాలయమునుండి జవాబు, అవసరమున్న జవాబి కార్డులు వ్రాయండి.

మీమీకాయితములమీద ముఖ్యముగా మీపేరు చందాపట్టీలో వుండు నంబరుతో సహా వ్రాయండి. ఇట్లు

గోలకొండ కార్యాలయము.

ప్రకటన

— —

ఆంధ్రజాతీయపక్షము

మహబూబునగరు జిల్లాకాన్ఫరెన్సు సందర్భమున ఆంధ్ర జాతీయపక్షము తరఫున రెండవ ఆక్టోబరు సోమవారం సాయంకాలం మహబూబ్‌నగరులో శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి అధ్యక్షతలో సభ జరుపుటకు నిశ్చయించి, ... ఆయా సభలో ఆహ్వానించుచున్నాము ... (కొంత భాగము అస్పష్టము) ... రెండవసభ ఒక్కటే ... ఆంధ్రజాతీయ పక్షము ... జరుపుటకు నిశ్చయించడమైనది.

బూర్గుల రామకృష్ణారావు

— —

సభలాగిపోయినవి

రామాపురముతాలూకా ... అక్టోబరు

శ్రీ ... రామశాస్త్రిగారి అధ్యక్షతన ఇచ్చట ... అక్టోబరు ... న జేసిన గాంధీజయంతి ఉత్సవము ... "అహింస"ధ్వజము ద్వారా జిల్లాధికారికి తెల్ప బడినది, ఆరోజున తను వీర్పాట్లు పూర్తిచేయవలెనని తాలూకా కార్యదర్శి, శ్రీ పెండ్యాల రామానుజరావుగారు కూడ తెల్పజేసినారు ఆపేపకారము ... అక్టోబరు ... రోజు ఉత్సవమునకు పందిరి నిర్మించి అధ్యక్షులవారికి స్వాగతమిచ్చుటకై పెండ్యాల స్టేషనుకు పోయినాము మధ్యాహ్నము బండిలో శ్రీ అధ్యక్షులవారు మరియు జిల్లా కార్యదర్శి శ్రీ ... రాజలింగం గారు వచ్చినారు ఆదేవసమయమున శ్రీ పెండ్యాల రామానుజరావుగారు తాలూకాధికారియొక్క ఉత్తరము తో అచ్చట ప్రత్యక్షమైనారు అందులో తహసీలు ద్వారా అనుమతిపొందువరకు రామాపురము మధురపురము వీరు మున్నగు గ్రామములలో గాంధీజయంతి ఉత్సవము జేయరాదని ఆజ్ఞ యుండెను ఈఆజ్ఞా పత్రము వారికి నిన్నసాయంత్రము అందజేయబడినదని చెప్పినారు తీరాపని యానుసరించి ఆజ్ఞవచ్చినందున అందరికి ఆశాభంగము కలిగినది అనుమతికొరకు ప్రయత్నించెదమని చెప్పి జిల్లాకార్యదర్శిమరియుతాలూకాకార్యదర్శిగారలు ... వెళ్ళినారు అధ్యక్షులవారు ... బస్సు ద్వారా హన్మకొండకు వెళ్ళినారు వేసిన పందిరి ప్రభుత్వాజ్ఞకు ఎదురు చూచుచున్నది

ఇట్లు
... వీరాచారి
కార్యదర్శి
ఆంధ్రజాతీయ గ్రామసేవా సఘము

—

లేఖ

శ్రీ గోలకొండ పత్రిక సంపాదకులవారికి

అయ్యా!

...వ సెప్టెంబరునుండి ఆంధ్రజాతీయపక్షము వరంగల్ తాలూకాపక్షమున గాంధి జయంతి బహిరంగ సమావేశాలు రాజకీయేతరము గాజరిపించుటకు తెలియజేయుటకు గాను "అహింస"ప్రచారములు పూరించి అవ్వల్ తాలూక్దారు వరంగల్ గారి సముఖమునకు పంపియుంటిని అట్టిసమావేశాలలో గాంధీగారిజీవితవిశేషాలఆధ్యాత్మికముగా అరిస్సాంఘికముగా వివరించగలమని దరుసూచించిన నిర్మాణ కార్యక్రమములలోని హరిజన సమస్య ఖాదీపరిశ్రమ విద్యాప్రచారము గ్రామపునరుద్ధరణ వగైరాలను గురించిన ఉపన్యాసములు గావించుటయని మాయుద్దేశాన్ని తెల్పియుంటిని అయినా మాయుద్దేశము రాజకీయమని వారు అర్థము చేసుకొని తహసీలుపైపూర్తిగాపంపవలసినదిగా అంతవరకు ఈవిషయమైన మీటింగులు జరిపించకూడదని తెలుపుచు మొన్న చపాసి ద్వారా తాలూక్దారుగారి ఆఫీసునుండి శ్రీ ముఖము వచ్చినది రాజకీయాలు చెప్పము వద్దుచు అనుకొని మొదట తెల్యజేసి మాగౌరవాన్ని కూడ చంపుకొని ఈఘోర ఉత్తరువు ఆనుసరించినా దానికిఅర్థంలేనట్లు ... అనుజ్ఞఇవ్వ రాదని మా ... కాదు న్యాయ విరుద్ధము ... ఆలీపుఫారము పై పంపవచ్చును అనుజ్ఞ యవసరములేదనే భావింపబడును అట్టిచో ... మాలు గారు తమస్వంత శాసనాన్ని ... అనుజ్ఞఇవ్వజాలమంటూనిషేధం పంపటం మాకు చాలా విస్మయము కలిగించినది వెంటనే ... ప్రజలు తెల్పికొనుట చాలా యవసరమని విజ్ఞానము కోరుచు పత్రికా సంపాదకులు విమర్శయున శ్రద్ధ ... కోరుచున్నాను.

ఇట్లు తమవిధేయుడు
పెండ్యాల రామానుజరావు ఓయగల్లు
తాలూకాంధ్ర జాతీయపక్ష కార్యదర్శి.

— —

కిర్సనాయిలు; పంచదార కరువు

— —

హుజూర్ నగర్

— —

ఈ తాలూకాలో కిర్సనాయిలు పంచదార దుకాణములు ఒక టొకటిమాత్రమే యున్నవి ఇది వరలో ప్రాతికరులలో సర్కారుమెంటువారు కిర్సనాయిలు పంచదార చిల్లర అమ్మకము నుచే యుంచుటచే తాలూకా ప్రజలు సర్దుబాటుగాకాలము గడుపుచుండిరి కాని సుమారు ... మాసములనుండి సర్కారువారి ఆయిష్టతచేతసారి కిర్సనాయిలు పంచదార చిల్లర అమ్మకమును మానుకొనిరి ప్రస్తుతము ఉద్యోగస్థులకు మాత్రమే ... తెచ్చుకొనుచున్నారు ... అవుచు ... వ్యాపారస్థులకు ఇతరులకు ... అమ్ము కొన్నచూ తమ మంజూరి అవుచున్నది ... ప్రజలకుతిరి చెప్పుటకు వీలు లేకుండాయున్న దరఖాస్తులు తహసీలు కచేరి ... వెళ్ళి ... పోయినప్పటికి ... గారు ... దరఖాస్తులు చదువుకొని వారికి వచే ... మంజూరు చేసిన అదృష్టమే ... భాగవంతుడు ... కలిగించుటకు ... తాలూకా ... ప్రజలు ... సూచించి ... చెప్పుచు భగవతుడా ... హుజూర్ నగర్ తహసీలు కచేరి ... సాధించవలదని కోరుచు తిరిగి వెళ్ళిపోవుచున్నారు.

రమ్యమైనరెండవవారము

ఈస్టిండియా ఫిలింకంపెనీవారి

బ్రహ్మాండమైన తెనుగు చిత్రము

లవకుశ

నటీనటకులు పారుపల్లి సుబ్బారావు, పారుపల్లి సత్యనారాయణ మాస్టరు భీమారావు శ్రీమతి శ్రీరంజని మొదలగువారు నటించినారు.

బాలుర మధురమైనపాటలు, అరణ్యముయొక్క ఆత్యద్భుత దృశ్యములుగల అమోఘచిత్రము చూచి ఆనందించండి.


ఆర్గోస్ టాకీస్

ప్రతిరోజు రెండుఆటలు 6-30కు రాత్రి 10 గంటలకు

రేటు 0-8-0 గ్యాలరి 0-6 కుర్చీ 0-8-0 సోఫా 1-0-0

... హైదరాబాదు దక్కన్

Khanand Sons



దిహైదరాబాదు కోఆపరేటివ్ డొమినియన్

బ్యాంకు లిమిటెడు

(స్థాపితము మార్చి ...)

కార్యాలయము షాహా రాఉస్మాను హైదరాబాదుదక్కన్

టెలిఫోను ...

అధ్యక్షుడు దివాన్ బహదూర్ యస్. అరవముదయ్యంగారు బి ఎబి యల్ ఎం బి- ఇ

ఉపాధ్యక్షుడు సయ్యదుమిర్జాగారు. ఎం.ఎ (కాంటబ్) సి ఐ (లండన్)

కరెంటు ఎకౌంట్లు ప్రతిశతి 3/4వంతునవోజాన నిలువలపైన యివ్వబడును

ఫిక్సుడు డిపాజిట్లు ఒకటి. రెండు సవత్సరములవరకు తీసుకొనబడును. వడ్డీ రేట్లు దరఖాస్తుల పై తెలపబడును.

సేవింగుబ్యాంకు మరియు స్పెషల్ సేవింగు బ్యాంకు — మొదటి దానిపై ప్రతిశతి 1 టిన్నరవంతున రెండవదానిపై 1టివంతున స్పెషల్ సేవింగుబ్యాంకు నుండి చెక్కులతో రూపాయలు తీసుకొనబడును.

అన్ని విధముల బ్యాంకువ్యాపారములు చేయబడును

యింకఇతరవివరములకొరకు మీరు ఈక్రింది వారికి వ్రాసి కనుగొనవచ్చును

కె. యల్. వి. అయ్యర్

మానేజరు

Khan and Sons

వసతియందు

ది రాయల హోటల్

ఫోన్‌నం: 3462

హైదరాబాదు దక్కన్

Khan and Sons

గోల్కొండ పత్రిక

Golkonda Patrika

Vol. 19 — No 41

Published on every Monday and Thursday. Hyderabad-Dn.

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

2—10—1944

శ్రీ కిషన్ చిత్రం కమిటీనుండి

బయటపడినాడు

[illegible]

సింధు సంస్థానము

అల్లా బక్షహత్యాభియోగ సందర్భములోనా?

[illegible]

కామ్రేడ్ వెంగము

[illegible]

ఉప్పుకారం దసరా

[illegible]

అరబ్బులు నగరం లోనికి రాకూడదు

[illegible]

పఠాన్ వాలాగారి విడుదల చేయబడాయి

[illegible]

సేవాగ్రామ ఆశ్రమం మూయబడదు

[illegible]

[illegible]